# ఎల్లారెడ్డిలో ఏం చేయలేనోడు ఇక్కడేం చేస్తాడు?

- స్పీకర్ పోచారం
- డబ్బుల కోసం కొందరు పార్టీ మారుతున్నారు
- ప్రజలే వారికి బుద్ధి చెబుతారు

వర్ని, నవంబరు 14 : పలువురు నాయకులు డబ్బు కోసమే బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. వర్ని మండలం జాకోర, కూనిపూర్, వెంకటేశ్వర క్యాంపు, జలాల్‌పూర్, సైద్‌పూర్, పులి క్యాంపు, రాజ్‌పేట, శంకోర తదితర గ్రామాల్లో మంగళవారం పోచారం శ్రీనివాసరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయనకు గ్రామాల్లో మహిళలు మంగళహారతులు ఇస్తూ.. ప్రజలు బాణాసంచా కాలుస్తూ.. పూల వర్షం కురిపిస్తూ.. స్వాగతం పలికారు. జాకోర గ్రా మంలో బోయిలు చేపల వలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోవడంతోనే ఓటమి పాలైన రవీందర్‌రెడ్డి ఇక్కడ ఏం చేస్తారని ప్రశ్నించారు. డబ్బుతో ఇక్కడ గెలుస్తానన్న ధీమాతో కాంగ్రెస్ అభ్యర్థి ఓటర్ల దగ్గరకు వస్తున్నాడన్నారు. పలువురు నాయకులు ఆ డబ్బుకు ఆశపడి పార్టీలు మారుస్తున్నారని, అలాంటి వారికి తగిన గుణపాఠం నేర్పుతామన్నారు. తాను ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకొని పరిష్కారం చేశానన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తానన్నారు. ప్రచారంలో పోచారం రవీందర్ రెడ్డి, వర్ని జడ్పీటీసీ సభ్యుడు బర్దావల్ హరిదాస్, ఏఎంపీ వైస్ చైర్మన్ గోపాల్, సర్పంచులు గోదావరి, అనితావెంకాగౌడ్, రేణుక, ఎంపీటీసీ సభ్యురాలు సాయిలు, సావిత్రి, సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గంగారాం, బీఆర్ఎస్ నాయకులు వీర్రాజు, గిరి, సాయిలు పాల్గొన్నారు.



జలాల్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పోచారం శ్రీనివాసరెడ్డి


జాకోరలో పోచారానికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు


### పోచారానికి మద్దతుగా ప్రచారం

బాన్సువాడ రూరల్/రుద్రూర్/బాన్సువాడ/కోటగిరి/నస్రుల్లాబాద్/బాన్సువాడ టౌన్, నవంబర్ 14 : పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. మంగళవారం బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్, తాడ్కో ల్, బోర్లం, కొల్లూరు, హన్మాజీపేట్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. పోచారం శ్రీనివాసరెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బాన్సువాడలోని ఒకటో వార్డులో నాయకులు ప్రచారం నిర్వహించారు. పోతంగల్ మండలం హంగర్గా, సుంకిని గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మండల నాయకులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్, మైలారం, నాచుపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుల ఆధ్వర్యంలో నాయకులు జోరుగ ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చందూర్ మండలం ఘన్‌పూర్‌లో కారు గుర్తుకు ఓటు వేసి పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణాగౌడ్, సర్పంచ్ దాసరి గంగారాం, సాయగొండ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కేవలం పోచారం శ్రీనివాసరెడ్డితోనే సాధ్యమని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారానికి మద్దతుగా బాన్సువాడలోని 9, 11వ వార్డుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి డీసీసీబీ చైర్మన్ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. మరోమారు బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ ఏర్వాల కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, స్థానిక కౌన్సిలర్లు లింగమేశ్వర్, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్, రమాదేవి, కిరణ్ కుమార్, బీఆర్ఎస్ పట్టణం మహిళా అధ్యక్షురాలు అనిత, ప్రధాన కార్యదర్శి ప్రతిమారెడ్డి, యూత్ అధ్యక్షుడు యూనూస్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని 16వ వార్డులో మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్లు రమేశ్, బీఆర్ఎస్ నాయకులు ఉదయ్, రాజశేఖర్, అబ్బయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


హంగర్గాలో ప్రచారంలో పాల్గొన్న పోచారం సురేందర్‌రెడ్డి


బాన్సువాడలో ప్రచారంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్ రెడ్డి


జాకోరలో ప్రచారం నిర్వహిస్తున్న పోచారం రవీందర్‌రెడ్డి


దేశాయిపేట్‌లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

## చట్టాన్ని అందరూ గౌరవించాలి

నస్రుల్లాబాద్, నవంబర్ 14 : చట్టాన్ని అందరూ గౌరవించాలని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం నస్రుల్లాబాద్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద పోలీసులు వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. స్పీకర్ పోచారం వారికి పూర్తిగా సహకరించారు. స్పీకర్ వెంట ఉన్న వాహనాలను సైతం పూర్తిగా తనిఖీ చేశారు. తమకు పూర్తి స్థాయిలో సహకరించిన స్పీకర్‌కు పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.


పోచారం వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన ఉండాలి

రుద్రూర్, నవంబర్ 14 : బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పార్టీ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి అన్నారు. రుద్రూర్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఓటరుతో మాట్లాడి కారుగుర్తుకు ఓటు వేసేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తపై ఉందని అన్నారు. జడ్పీటీసీ గంగారాం, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సంగయ్య తదితరులు ఉన్నారు.


రుద్రూర్‌లో మాట్లాడుతున్న పోచారం సురేందర్‌రెడ్డి

## ఘనంగా బాలల దినోత్సవం

బాన్సువాడ రూరల్/కోటగిరి/చందూర్, నవంబర్ 14 : దివంగత భారత ప్రధాని, జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాన్సువాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా మండలంలోని దేశాయిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చిన్న రాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎర్వాల రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు నక్క ప్రవీణ్, వెంకటరమణ, నరేందర్, సుంక్యా, అమర్ సింగ్, శంకర్ పాల్గొన్నారు. ఉమ్మడి కోటగిరి మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం జాతీయ బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. చందూర్ మండల కేంద్రంలో చిల్డ్రన్స్ డేను ఘనంగా నిర్వహించారు. విక్టరీ పాఠశాలలో విద్యార్థులు రకరకాల వంటలు తయారు చేసి 170 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఇక్కడికి వచ్చిన ఆహ్వానించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అతిథులు విద్యార్థులు తయారు చేసిన వంటలను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల అధినేత కొడాలి రాంచదర్ రావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జల్లాపల్లిఫారం అంగన్‌వాడీలో నిర్వహించిన బాలల దినోత్సవంలో పాల్గొన్న చిన్నారులు


చందూర్‌లో విద్యార్థులు ఏర్పాటు చేసిన వంటలను కొనుగోలు చేస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

## 'బీజేపీ నాయకులు రెచ్చగొడితే సహించం'

బాన్సువాడ రూరల్, నవంబర్ 14 : ప్రశాంతంగా ఉన్న బాన్సువాడ నియోజకర్గంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే సహించబోమని బీఆర్ఎస్ మండల నాయకుడు దొడ్ల వెంకట్రాంరెడ్డి హెచ్చరించారు. మంగళవారం నాగారాం గ్రామంలో సర్పంచులు రాచప్ప, తుకారాం, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు, పోచారం కుటుంబీకుల ఇండ్లకు బీజేపీ స్టిక్కర్లు అంటించడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ గొడవలు సృష్టించి లబ్ధి పొందాలని చూస్తున్నారని, బీజేపీ నాయకులు ఇలాంటి పనులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పోచారం శ్రీనివాసరెడ్డి 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ గొడవలు సృష్టించే పనులు చేయలేదని తెలిపారు. మరోసారి రెచ్చగొట్టే పనులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మహేందర్‌రెడ్డి, అశోక్, వినోద్, సాయిలు, మొగులయ్య, శ్రీకాంత్, పర్వయ్య, మహ్మద్, నారాయణరెడ్డి, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.